కొల్చారం: అప్పాజిపల్లిలో ఇంటింటీ ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

కొల్చారం: పోతంశెట్‌పల్లిలో ఇంటింటీ ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ మంజుల

ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తుకొస్తారా..?

● కాంగ్రెస్, బీజేపీలను ప్రశ్నించిన కొల్చారం ఎంపీపీ, జడ్పీటీసీ ● వెంకటాపూర్, అప్పాజిపల్లి, పోతంశెట్‌పల్లి గ్రామాల్లో జోరుగా ఇంటింటీ ప్రచారం

కొల్చారం/చిలిపిచెడ్/నర్సాపూర్, నవంబర్ 23: ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు గుర్తుకొస్తారా అంటూ కొల్చారం ఎంపీపీ మంజుల, జడ్పీటీసీ మేఘమాల ప్రశ్నించారు. కొల్చారం మండలంలోని వెంకటాపూర్, పోతంశెట్‌పల్లి, అప్పాజిపల్లి గ్రామాల్లో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి కోడళ్లు కీర్తిరెడ్డి, రుత్విక్‌రెడ్డిలతో కలిసి ఎంపీపీ, జడ్పీటీసీ ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వారు మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాల్లో దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేశారని, ఈ పథకాలు ఇంకా ముందుకు సాగాలంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకే వేసి సునీతారెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకుల మాయమాటలను నమ్మొద్దని సూచించారు. ఈ సందర్భంగా అప్పాజిపల్లి గ్రామంలో మహిళలు,యువకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు నెల్లి కిష్టయ్య, నాగరాణి నర్సింహులు, చలం ఝాన్సీరాణి యాదగిరి, గోదావరి, ఎంపీటీసీ భాగ్యలక్ష్మీసిద్ధిరాములు, మండల గౌడ సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు వెంకట్‌గౌడ్, మాజీ సర్పంచులు చిట్యాల యాదయ్య, సునీతావెంకట్‌గౌడ్, నాయకులు సురేశ్‌గౌడ్, ఏడుపాయల డైరెక్టర్ యాదగౌడ్, మాజీ డైరెక్టర్ గౌరీశంకర్, చిన్నాఘన్‌పూర్ సొసైటీ వైస్‌చైర్మన్ పిల్లెల రాజు, బీఆర్ఎస్ యువత నాయకులు సోమ నర్సింహులు, శ్రీకాంత్, రాజేశ్, నెల్లి రాజు, మహేశ్, దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

☛ చిలిపిచెడ్ మండలంలో ఇంటింటికీ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. గురువారం మండల కేంద్రమైన చిలిపిచెడ్‌లో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలుపించాలని కోరుతూ ఎంపీపీ వినోదాదుర్గారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు గడపగడపకూ తిరుగుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

☛ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా నర్సాపూర్ మున్సిపాలిటీలో ఇంటింటీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతున్నది. నర్సాపూర్ మున్సిపల్ 13వ వార్డులో బీఆర్ఎస్ ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షుడు రావూఫ్ ఆధ్వర్యంలో సునీతాలక్ష్మారెడ్డి తరుపున గురువారం గడపగడపకూ తిరుగుతూ ప్రజలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి సునీతాలక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చిలిపిచెడ్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ వినోదాదుర్గారెడ్డి

నర్సాపూర్ మున్సిపల్ 13వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న రావూఫ్

కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పాలి

కొల్చారం, నవంబర్23: గిరిజనుల మనోభావాలు కించపరిచే విధంగా వ్యవహరించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కొల్చారం మండల ఉపసర్పంచులు ఫోరం అధ్యక్షుడు లంబాడీ వినోద్‌నాయక్ అన్నారు. నారాయణఖేడ్‌లో జరిగిన బహిరంగ సభలో గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని అందజేసేందుకు ఆమె సోదరులు వెళ్లగా రేవంత్‌రెడ్డి తమ నాయకులను పక్కకు తోసివేశాడని ఆరోపించారు. ఈ నేపథ్యంలో గిరిజనులంతా ఏకమై అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని వినోద్‌నాయక్ పిలుపునిచ్చారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కొల్చారం, నవంబర్ 23: మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో గణేశ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మండలంలోని వరిగుంతం, పోతంశెట్‌పల్లి, అప్పాజిపల్లి, కిష్టాపూర్, రాంపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లోని వసతులను పరిశీలించి, సూచనలు చేశారు. ఆయన వెంట ఏపీవో మహిపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

కొల్చారం: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో గణేశ్‌రెడ్డి

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

కొల్చారం, నవంబర్ 23: కాంగ్రెస్ విధానాలు నచ్చకనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు కొల్చారం మండలం చిన్నాఘన్‌పూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పులెబోయిన మల్లేశం తెలిపారు. నర్సాపూర్‌లో గురువారం మంత్రి హరీశ్‌రావు సమక్షంలో మల్లేశం గులాబీ కండువా కప్పుకున్నారు. అంసాన్‌పల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్పల శేఖరయ్య వెంకటాపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి కోడళ్లు కీర్తిరెడ్డి, రుత్విక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎంపీపీ మంజుల కాశినాథ్, జడ్పీటీసీ మేఘమాల సంతోష్ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, అంసాన్‌పల్లి మాజీ ఎంపీటీసీ నారాయణ, పోతంశెట్‌పల్లి, కిష్టాపూర్ సర్పంచులు నాగరాణి, గోదావరి, పోతంశెట్‌పల్లి ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం: సునీతాలక్ష్మారెడ్డి కోడళ్ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శేఖరయ్య

కొల్చారం: మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్న పులెబోయిన మల్లేశం

చిలిపిచెడ్: అంతారలో వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా డీఆర్‌డీవో ఎ.శ్రీనివాస్, ఆడిషనల్ డీఆర్‌డీవో భీమయ్య

ప్రతి ధాన్యపు గింజనూ కొంటాం

● జిల్లా డీఆర్‌డీవో ఎ.శ్రీనివాస్

చిలిపిచెడ్, నవంబర్ 23: ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదని, రైతులు అధికారులకు సహకరించాలని జిల్లా డీఆర్‌డీవో ఎ.శ్రీనివాస్, ఆడిషనల్ డీఆర్‌డీవో భీమయ్య సూచించారు. గురువారం మండలంలోని అంతారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రంను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో రైతులు ధాన్యంలో తాలు, మట్టి, పొల్లు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కేంద్రానికి వచ్చిన వెంటనే ధాన్యాన్ని తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని కేంద్రం నిర్వాహకులకు ఆదేశించారు. కార్యక్రమంలో డీపీఎంలు మోహన్, ప్రకాశ్, మండల ఏపీఎం ప్రేమలత, ఎంపీవో రమేశ్, ఐకేపీ సీసీ నర్మద, గ్రామ కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కొల్చారం: ఓటుహక్కు వినియోగించుకుంటున్న ఓ వృద్ధురాలు

ఇంటి వద్దే ఓటేసిన దివ్యాంగులు, వృద్ధులు

కొల్చారం, నవంబర్ 23: ఎనభై ఎండ్ల పైబడి, నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులు, దివ్యాంగులు గురువారం కొల్చారం మండలంలో 22 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరి కోసం ఆయా గ్రామాలకు ఎన్నికల అధికారులు ఇంటి వద్దకే వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా వీరితో ఓటు వేయించారు. ముందుగా వయోవృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్ద వేసే పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా ప్రభుత్వం ఈసారి నూతనంగా వయోవృద్ధుల, దివ్యాంగుల ఇంటి వద్దనే ఓటు వేసే సౌకర్యం కల్పించినట్లు ఎంపీడీవో గణేశ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పోలింగ్ అధికారి వెంకటేశం, సహాయ పోలింగ్ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్, కార్యదర్శులు, బీఎల్వోలు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గౌడ సంఘం

కొల్చారం, నవంబర్ 23: మండలంలోని ఏటిగడ్డమాందాపూర్‌లో శ్రీ రేణుక(ఎల్లమ్మ)మాత దేవాలయ నిర్మాణానికి గురువారం భూమిపూజ జరిగింది. గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టనున్న ఆలయ నిర్మాణానికి వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజాగౌడ్, గౌడ సంఘం సభ్యులు అంజాగౌడ్, మల్లాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దేవాలయ వార్షికోత్సవం

వెల్దుర్తి, నవంబర్ 23: మండల కేంద్రమైన మాసాయిపేటలో సాయిబాబా దేవాలయం ఎనిమిదో వార్షికోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి దంపతులు, పలువురు భక్తులు అఖండ ధీపారాధన, సాయిబాబాకు 108 కలశాలతో ఏకాదశ రుద్రాభిషేకం, మధ్యాహ్న మహిళల కుంకుమార్చన, గణపతి హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.